# తల్లిచేప కథలు

## అల్లంరాజయ్య



“బిడ్డా! నీళ్ళధార తెగినమడుగు ఎండిపోతది... సేపలు నీళ్ళల్లనే బతుకుతయి. నా కొడుకులను వెనక్కి రావద్దని చెప్పు... బిడ్డా ముసలిదాన్ని వొలలబడ్డ... పెద్దోడు చెప్పింది కానలే. పెద్దోడు కల్సిన నీళ్ళధారలనే సిన్నోన్ని పొమ్మని చెప్పు. నేను బతికి బట్టకడుతే మీ యవ్వ మరింక ఎన్నడూ వొలల సిక్కదని చెప్పు...”

## ఏటికి ఎదురీతలో


| | | |
|---|---|---|
| | ముందుమాట | |
| | రాజన్న మార్గం ... వరవరరావు | xi |
| 1. | పాలేరు | 1 |
| 2. | యంత్రాలు | 20 |
| 3. | బొగ్గులు | 36 |
| 4. | కల | 47 |
| 5. | శత్రువు నేర్పిన పాఠం | 51 |
| 6. | తుడుం | 61 |
| 7. | మార్పు | 65 |
| 8. | సమ్మె | 86 |
| 9. | రేగుపండ్లు | 107 |
| 10. | కుల పంచాయతి | 114 |
| 11. | ఎముకలు | 124 |
| 12. | చేపలు - కప్పలు | 140 |
| 13. | పశువులు | 148 |
| 14. | పంట | 166 |
| 15. | రామయ్యపల్లె పీడిత ప్రజల మార్గం | 181 |

16. కథ 185
17. కంకలట్టు తుపాకులు 195
18. ఇంధనం 200
19. దూదిపులి 215
20. సెంట్రీ 220
21. పుడమి పుత్రులు 225
22. రగల్ రాజ్జెం మైసివాకట్ 242
23. మేము అజేయులం 267
24. కావాల్సిన వాడు 269
25. ఆకలి మంటలు 274
26. దొరగారి కుక్క 280
27. మట్టి మనిషి 291
28. తల్లి చేప 303
29. దయ్యాలు 313
30. తుపాను 321
31. నెలవు 349
32. కామ్రేడ్ రాజన్న మార్గం 372

# పాలేరు

చందమామ పడమటి దిక్కువంగి పాలిపోయి వెలుగుతున్నది. చేండ్ల తెల్లజొన్న కర్రలు గాలికి మెల్లెగా కదులుతున్నాయి...చిమ్మెట్లు అలిసిపోయి పలుకు తున్నాయి....కడమంచెమీద పడుకున్న పాలేరు వెంకులు 'రామ రామ పరాత్పర....' అని లేచి అలవాటు ప్రకారంగా పెద్దగా కేక వేసిండు. "ఓరి చెందురుగో....." అని అరిచి నడి మంచెలో కూకుండి, "పడుసో పెడుసో నని గందుకనే అంటరు.... నిదుర బోయిండంటే దున్నపోతు తీర్గ లేవడు గదా? గీయీడుల గంత నిద్రా దరిద్రం గాకపోతె"..... గొనుక్కుంట ఒళ్లిరుసుకున్నడు.

"పాయె బతుకు గడిసిపాయె....పాత కచ్చులం (ఎడ్ల బండి) కుక్కోల్లెయి పోయింది సెత్త. పని చేసి చేసి సెత్తల జిగిసచ్చె. రేపో మాపో ముసలెద్దు తీర్గయిపోతది పని వరుస. దొర ఎన్నడో గడికి పిలువనంపుతడు. కుదిమట్రంగా కడుపుల సల్ల కదలకుంట కుర్సిల కూకుండి....మెత్తటి మాటతోని కట్టసుకాలడుగు తడు. అన్నియి నంక దసిలి తువ్వాల్ల చెప్పు వెట్టి కొట్టినట్టుగ "బిడ్డా! ఎంకవ్వా! ఎన్నేండ్లాయెర నా ఇంట్ల పాలేరుండి" అంటడు. "మట్టి సెత్త బిడ్డా! సెట్టుడిగినట్టు సెత్త ఉడిగిపోతది. ఆయిసు ఉడిగిపోతది. నిన్నెవడడిగిండు? నాకే మునుపటితీర్గ పెయిల బలం లేదు ....నా దేమొ భారిసేత, భారెడ్లు నీకెరికేగదా! మరందుకని ఉగాదికి మరింక పనిలకు రావద్దు." దొరమాటలు తనే గొనుగుతూ వెంకులు మంచెకు ఆన్చిన కర్ర నిచ్చెన ఒక్కొక్క తాపెనమీద ఒక్కొక్క అడుగు బరువుగా వేస్తూ మంచె దిగబట్టిండు. పాత నిచ్చెన తాపెన్లు కిరకిర లాడినయ్.

"ఇయ్యేడు సేపిచ్చిన నిచ్చెనే కిరకిర ఊగులాడుతుంది - మనిషి కచ్చిందా?" అనుకుంట మంచె కిందికి దిగిండు.

కాళ్లకింద చేండ్ల మట్టి పెళ్ళలు కరుకుగా - ఉండీ ఉండీ తోలె పైరగాలికి జొన్న కంకులు చిత్రంగా కదులుతున్నాయి. సలిసలిగా అన్పిచ్చింది. మంచెపక్క కుంపటి దాకా నడిచి చెయ్యితో పైన పేరిన బూడిద తొలిగించి ఎండిన పిడుక ఒకటి తుంచి కుంపట్లో వేసిండు. రొండి కున్న పాత చుట్టతీసి కుంపట్ల లోపటి నిప్పుతీసి చుట్ట మీద వేసుకొని, ఒక పీల్పు చుట్ట కాల్చిండు. ముంగాళ్లమీద కూర్చున్నడు.

# యంత్రాలు

"భోమ్...." కుక్క ఏడుపులా సైరన్ చాలాసేపు కూసింది. అంట్ల గిన్నెలు తోముతున్న రాధమ్మ 'మొద్దు ముండాకొడుకింకా లేసినట్టులేదు' అని మనసులో అనుకోవాల్సిన మాట పైకే అనేసి ఆ చుట్టుపక్కలో ఎవరన్నా ఉన్నారేమోనని చూసింది. గుడిసె చూరుకింద కాళ్ళు బారజాపి ఆవులిస్తూ నెత్తి గోక్కుంటున్న కొడుకు - అతని పక్క కర్రపుల్లల మీదికంటా వంగి కడుపులోని పేగులు బయట కొచ్చేలాగా మండని పొయ్యిని ఊదుతున్న బిడ్డ కనిపించారు.

"నారీ! మీ అయ్యను లేపుపోర కంపిని సీటయ్యింది" కొడుకు నుద్దేశించి చెప్పింది.

"నీ యవ్వ లేపుతె తన్నత్తడు, నేను లేపపో" కొడుకు పండ్లు గిలకరిచి గోకుడులో లీనమైపోయాడు.

"నారీగాడు సత్తడట - నువ్వన్న లేపుపోయే పోరీ!" అసహనంగా అన్నది తల్లి.

"పొయ్యంటుకోకపోతె నన్నే తిడ్తవ్! పోరాదుర....." పిల్ల గుప్పునలేచిన పొగకు కండ్లు మండుతుండగా అరిచింది.

"కొడుకును గొంటబోయి గోదాట్లేసిండ్లు - బిడ్డ బీట్లె బోయింది. అవుతల సీటిచ్చినా తెలివైతె లేదుగద, ఎట్ల తెలివత్తది తాగింది సర్కారు సారాయె - అప్పులోల్లు ఇంటిసుట్టు దిర్గి పెండ్లమాలు దిట్టినా సోయెక్కడిది. మారే సంసారం ఈద వశంగాదు. ఊబిల దిగి పెద్దల దల్సినట్టున్నది బతుకు. ఉన్నూరు కగ్గి తగిలి పేలాలేరుక బుక్కి నట్టయ్యేబతుకని - గుడిసె మీద దెబ్బగొట్టి ఉన్న కొండ్రమ్ముకొని గీడికత్తె గీడ గీబతుకు." గొనుక్కుంటూ మసి చేతులతోనే రాధమ్మ గుడిసెలోపలికి జొరబడ పోయింది. నుదురుకు చూరు కొట్టుకొని బురబుర పొంగింది.

'గుడిసె కగ్గిదల్ల తలలు బలుగ్గొట్టెటట్టున్నది' అనుకుంటూనే లోపలికి నడిచింది.

గుడిసెలోపలంతా చీకటి చీకటిగా, చెమ్మగా ఉన్నది. గుడిసెకప్పు చిల్లుల్లో నుండి ఎండపొడ గొట్టాల్లాగ దిగకపోతే లోపలేమున్నదో కనుక్కోవటం కష్టం. కాల్లు నిలబొడిసి తేరిపార చూస్తేకాని మొగడు కన్పించలేదు.

కుక్కి మంచంలో బొక్కబోర్ల పడుకొని సన్నగా గురకపెడుతున్నాడు కనకయ్య. అతని చెంపలమీదికంటా చొల్లుకారి ఎండిపోయున్నది.

“దున్నపోతు తీర్గ ఎట్ల గుర్రుకొడుతండోసూడు. రాత్రంతేమొ లెల్లెపాటలు పాడుకుంట ఏ దుమ్ములో పొర్లి, తెల్లారంగ మారాజు నిదుర...ఏమయ్యా....లే...లే. మిండెడు బిలుత్తండు సీటయ్యింది,” రాధమ్మ పుల్లల్లాంటి చేతులతో భర్తను అటిటూ కదిపింది.

కనకయ్య ఇటునుండి అటు ఒత్తిగిలి మళ్ళీ గురకకు తయారయ్యాడు.

“నిన్నే సీటయ్యింది....సీటీ” చెవిదగ్గర నోరుబెట్టి బిగ్గరగా పిలిచింది.

“ఏందెహేఁ ఆయిలు అయిపోయిన ఇంజన్‌తీర్గ....” కనకయ్య మంచం కిటకిట లాడగాలేచి కూర్చుండి ఆవులించిండు. మొదట చీకటితప్ప మరేమీ కన్పించ లేదు. ఆ తరువాత నల్లగా, నరాలుతేలి మాసిన గుడ్డలు చుట్టుకొని చింపిరి తలతో భార్య కనిపించింది. లేవబోయాడు. కండ్లు, తలా తిరుగుతున్నాయి, కాల్లు పట్టేసినయ్.

“సుట్టదాగేదాన్నిడిత్తే పావాకు నమిలేది దొరికినట్టయ్యింది బతుకు” రాధమ్మ గొనుగుతూనే గుడిసె బయటకు నడిచింది.

“ఛత్తెరి గత్తరిముండ - తాతలనాడు బోయిన భూమిని మర్చిపోదుగదా! పదేండ్ల బట్టి పొద్దున్నే భాగోతం.” కనకయ్య తల విదిలించి, చేతులు ఝాడించి లేచి నిలబడినాడు.

“నారిగ ఏడసత్తివిరా! సీటయ్యినాదిరా!” ముఖమంతా చికాకుగా మార్చుకొని అరిచిండు.

“మొరిగిందే నాయిన” నారాయణ అంతకంటె అసహనంగా గుడిసె చూరుకిందినుండే....చెప్పాడు.

కనకయ్య ఉలిక్కిపడి ఎవరో తరుముతున్నట్లుగా ఆదరబాదరగా గుడిసెలో నుండి రాబోయి ఏదో పాత్రను తన్నేసిండు. పాత్ర బొకబొకలాడింది. గుడిసె

# బొగ్గులు

సూర్యుడు తూరుపు ఆకాశంమీద రగరగలాడుతున్నాడు...దూరంగా కనిపిస్తున్న ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ గొట్టాల్లోంచి పొగ నీర్సంగా లేస్తోంది. రోడ్డు చచ్చి పడున్న కూకేటి పాములాగున్నాది. రోడ్డుమీద డొక్కు సర్వీసొకటి డబడబలాడుతూ వెళ్లింది. రోడ్డు కవతలి బొగ్గు బాయిలు నిశ్శబ్దంగా ఉన్నాయి. మరో రోజయితే చెవులు చిల్లులుపడే విధంగా బొగ్గు గనుల్లో హాలర్లు తిరిగేవి...

రోడ్డు కీవలివేపు వందగజాల దూరంలో తంగేడు చెట్లమధ్య ఒక పట్నం తుమ్మచెట్టు. ఆ చెట్టుకింద పదిమంది కార్మికులు దుమ్ములో కూర్చున్నారు. వాళ్ళ ముఖాలు వాడిపోయి ఉన్నాయి....ఎవరికివారే ఇంకొకరి మాటవినకుండా మాట్లాడుతున్నారు....ఆ మాటలకు కొసా మొదలు లేవు....ఒకరిద్దరు ఊరుపేరు లేకుండా కుక్క మొరిగినట్టు తిడుతున్నారు. ఆ తిట్లు, మాటలువింటూ ఇనుప బొగ్గుల పొయ్యి మీద చాయ్ కెటిల్ బెట్టుకొని ఒక స్త్రీ చాయ్ కాస్తోంది. చెట్టు మొదలుదగ్గర కాళ్ళ మీద కూర్చుని పాతబకెట్లో గ్లాసులు కడుగుతున్న పిల్లవాడు ఆ పని ఆతురతగా వేగంగా చేస్తున్నాడు. ఆ చెట్టు కావలివేపు అట్టముక్కల గుడిసె, గుడిసెమీదకంటా పారిన కాకరతీగ ఆకులు ఎండిపోయున్నవి. గుడిసె ముందు పాతసంచి బొంతమీద ఒక పిల్లకూర్చొని అగ్గిపెట్టె నొకదాన్ని ముందు పెట్టుకున్నది. ఆ అగ్గిపెట్టెలో ఒక అరగంట క్రితం బందీయైపోయిన బంగారు పురుగొకటి 'జుమ్మ'ని మోత పెడుతోంది. కాళ్లతో అగ్గిపెట్టె అంచులు గీరుతోంది.

"సావు ముండ! ఎట్లెగురుతవ్...నాకు కాల్లులేవనే గదా!" పిల్ల...

"వీనమ్మల కుక్కల్....." అన్నాడు తుంపిర్లు రాలుతుండగా మెల్లెకన్ను కార్మికుడు గడ్డాన్ని బరబర గోక్కుంటూ....

ఆ మాటెవరూ పట్టించుకోలేదు.

"పట్నంబోయి పండ్లూడగొట్టుకున్నట్టున్నది పని వరుస - నీ తల్లి...." చెక్కుకు పోయిన చెంపల కార్మికుడు అదుపు అడ్డూ లేకుండ వదరసాగిండు.

"ఆ నవ్వల-ఉన్నొల్లె బూమిని దిగమింగి ఆళ్ళు కూసుంటె-ద్దుత్తెరిగీ ఊరచ్చి రాలేదని ఆఖరి సెలుక సెక్క అమ్ముకొని ఆనిసుట్టీనిసుట్టు తిరిగి సత్తెమానె

మల్లగీడ దొరలుండరనుకుంటె గీడ దొరలు తయారు. ఏమన్నం?...మనకేం గావాలన్నం? దొంగ లంజ కొడుకులాలా ఏడంతరాల మేడలు గందట్ల పాయ ఖాన్లకో నల్ల-బాతురుంల నల్ల-కారులు, బూరులు బరండి కీసలుగాదు మనం కోరింది...మనం గోరిందేమిటి?'' అని లేచి నిలబడి ''ఒసే లంజెకాన చాయ్ జెప్పనపంపు....'' అన్నాడు గుండ్రటి మొఖం కల్గిన కార్మికుడు.

''నీనోరు పడిపోను-మాట్లాడ్తె నోట్లెనుంచి పురుగులు రాల్తయిగదా! ఏందిరా బాడ్‌కావ్....'' చాయ్ కాస్తున్న స్త్రీ కోపంగా కాకుండ యాదాలాపంగానే అన్నది.

''అబ్బో పత్తిత్తు....'' గూని ముసలోడు కిసకిస నవ్విండు.

''ఏందిర దవుడలు బడిపోయినోడ ఇప్పటి మాటేందిరా! ముఖం సూడు మొఖం-చిప్పలునాకే తపాసె మల్లె మొఖం. నేను పతివతనని ఎవరితోనన్న చెప్పిన్నారా! రాయేశా నీ బొంద మురుగజెప్పన ఉరికిరారా!'' అని కేకేసింది.

''అత్తన్న ఆగే'' గ్లాసులు కడుగుతున్న పిల్లవాడు...

మరి కాసేపటికి గ్లాసులొచ్చినయ్. గ్లాసుల్లో చాయ్ పోసింది. పిల్లవాడు అందరికి అందిచ్చాడు.

గుండ్రటి మొఖంవాడు గుడ్లు మిటకరిస్తూ చాయ్ చప్పరించి - 'ఇంతకూ నువ్వు సతీసావిత్రినంటవ్...' అన్నాడు.

''ఆ లంజకు నాకు పోలికేమిటి?''

''ఒసిలంజె....సూడవోతె సీతమ్మోరిని సుత లంజనే తట్టున్నది గదా?'' గూనివాడు.

''కాకపోతే?''

''ఎందుకుర్ర-కుక్కనోట్లే కట్టెబెడితె కుయ్యి కుయ్యి. దాని సంగతెరుకుండి దానిజోలికి బోతవు. ఆరందినాలనించి పనిలేదు. స్ట్రైయికంటె ఎవనికి సిన్నమెత్తు రంధిలేదుగదా! సీతమ్మోరని ఒకడు సావిత్రని మరొకడు.'' రాగిమీసాల యువకు డొకడు కసురుకున్నాడు.

''కొత్తాతమ్మీ'' అన్నది ఇందాకటి స్త్రీ తనో చాయ్ గుటుక్కునమింగి జవాబు వినకుండానే ''ఒరే ఎంకులు బావా కోసంత పావాకుంటెబెట్టు దవడ తీపునం మెక్కి పోతంది'' అని అక్కడినుంచి లేచి గూనివాని వద్ద కొచ్చి నిలబడ్డది. ''అరుసలు గలుపుడు బాగనే ఉన్నదిపటు-'' రొండినుంచి పావాకుతుంచి మీదినుంచి వేసింది.

# శత్రువు నేర్పిన పాఠం

**కో**ర్టు బోనులో ఒక గొల్లాయన నిలబడి ఉన్నాడు....చెదలు దిన్న గుంటుక చెక్కలాగా అమ్మతల్లి గుంటల ముఖం - అక్కడక్కడ పెరిగిన గడ్డం....ఎడమచెవికి అరిగిపోయిన ఎర్రరాయి కొనుకపోగు - బాగా మాసి చిరిగిన కుప్పనపు ధోవతి నిండా పేడ మరకలు - నల్లగా మాగిన గడుకకుండ లాంటి ఒళ్ళు...ఇదీ అతని రూపం...ఎడం కాలు ఏదో రాయి మీది నుండి పడ్డప్పుడు కీలూ తొలిగి కొంచెం వంకరయ్యి ఎగుడు దిగుడుగా ఉన్నది....అతని బట్టలనుంచి, ఒంటినుంచి గొర్ల వాసన గుప్పు మంటోంది ...అతని పక్క ఇంకా మీసాలు సరీగా మొలవని బోడగుండు యువకుడున్నాడు. అతని కణతల మీద అర్ధరూపాయంత కాల్చిన బర్రలు, ఒంటిమీద భుజాలు చిరిగిన ముతక బనీనూ... యువకుడి కుడికాలుకు మోకాలుదాకా ఏనుగు గజ్జిపుండు బాగా రెచ్చిపోయి సొనకారుతోంది. వారిపోలికల్ని చూస్తే తండ్రి కొడుకుల తీర్గున్నరు.

ఇంతలో ఎత్తుపళ్ళ గూని లాయరొకడు నల్లగౌను వేసుకొని కొంపలు మునిగి పోయినట్టుగా ముఖం మాడ్చుకొని హడావిడిగా వచ్చాడు.... గుమ్మడికాయ లాంటి జడ్జీ సుతారంగా అలవాటు ప్రకారంగా సుత్తిని బల్లమీద కొట్టి ఊబ చెంపలు కిందా మీదూ కాగా, ''ఆడర్...ఆడర్...'' అన్నాడు. జడ్జీ టేబులు ముందు కూర్చున్న కోతి ముఖపు గుమస్తా తన ముందున్న చెక్క బల్లమీది అద్దాలు కళ్ళకు తగిలించుకొని పెన్నుమూత తీశాడు.

ఎత్తుపళ్ళ లాయరు ఓమారు గాలిపంఖా వేపు, మరొకమారు కోర్టుబయటికి చూసి, ముద్దాయిలను చూడకుండానే జడ్జీవేపు కళ్ళు తిప్పి, ముద్దాయిల బోను వేపు నడిచాడు.

కోర్టు గుమస్తా లావుపాటి పుస్తకమొకటి తెచ్చాడు.

''రాళ్ళవానకూ బోడనెత్తికీ దంట-'' అన్నాడు యువకుడు.

తండ్రి తనకివేమీ పట్టనట్టు జడ్జీ తల మీదుగావున్న గొప్పవాళ్ళ బొమ్మలు చూస్తున్నాడు....అలవాటున్న వానిలాగానే పుస్తకం మీద చేయుంచాడు.

లాయరు మంత్రం లాగా ఏదో చెప్పి చివరకు ''అంతా నిజమే చెప్పుతాను'' అనమన్నాడు.

తండ్రి మామూలుగానే అన్నడు. కొడుకు "అంతా నిజమే చెప్పుతా....ను?" అన్నాడు వ్యంగ్యంగా. 'తా'ను కొంచెం సాగదీసి నిజమే ఎందుకు చెప్పాలె అనే అర్థం వచ్చేవిధంగా.

జడ్జీ కల్లు పులపాడిసిండు. నల్లకోటు లాయరు అప్పుడు సూటిగా ముద్దాయిల వేపు చూస్తూ...

"నీ పేరేమిటి?"

"గొల్ల గంగులు."

"మే 24వ తారీఖున నీ ఇంట్లో బాంబు పేలింది నిజమేనా?"

"నిచ్ఛమే..."

"ఆ తరువాత పోలీసులొచ్చి నీ ఇల్లు సోదాచేస్తే మరో అయిదు బాంబులు దొరికినయ్ నిజమేనా?"

"నిచ్ఛమే...."

"యువరానర్ సార్...అంటే అంతకుముందునుంచి నీ దగ్గర బాంబులున్న యన్న మాట"

"ఉన్నయి...."

"1978, అంటే రెండేండ్ల కింద నీ దగ్గర బాంబులున్నయా?"

"ఆటి సంగతే నాకెర్కలే...అయ్యేట్లుంతయో సుత దెల్వదు."

"1978లో మీ ఊళ్లో రైతుకూలి సంఘం బెట్టుకున్నారు. అందులో నువ్వు మెంబరు వైనావు..."

"అయిన - గందట్ల దొంగతనమేమున్నది? సాటుకుగాదు సంగం నేటుకే పెట్టుకున్నం."

"శ్రీపతి లక్ష్మణ్‌రావు నీకు తెలుసా?"

"గదేం మాట - మా నెత్తురు, మాంసం మింగి కూకున్న మా ఊరు దొర మా కెర్కలేదా?"

"రైతుకూలి సంఘం తరపున ఈ ముద్దాయితో సహా మరికొందరు 1978 ఆగష్టు 14వ తేదీన శ్రీపతి లక్ష్మణ్‌రావు ఇంటిమీద దాడిచేసి ఫర్నిచర్ విరగ్గొట్టింది.

# సమ్మె

కుయ్యిమని సైరన్ కూసింది. కార్మికులు నిద్రమొహాలతో, మసి, దుమ్ము నిండిన గుడ్డలతో ఉరుకులు పరుగుల మీదొచ్చారు. క్యాంటీను దగ్గర కొద్దిగా ఆలిస్యంగా వచ్చిన ముసలి గూనివానికి కోడిగుడ్డు దొరకనేలేదు. వాడు గుడగుడలాడుతూ రొట్టె ముక్కను విసిరికొట్టి పరిగెత్తాడు...రైటర్ దగ్గర టోకన్లు పడేసి లైటు క్యాబిన్‌లో లైట్లు తీసుకొనేటాల్లకు - సెమ్మాసులు ఓ నాలుగు తక్కువపడ్డాయి....ఉన్నవాటికి కామలు సరీగా లేనేలేవు. కామలున్నవి లుకలుక లాడుతున్నాయి. తట్టలు జల్లెడలై పోయాయి....

“మాకు మంచి ఇసెరెలు ఇయ్యకుంట పనిదీసుకోను సూత్తండ్లు - కంపనీ దివాళా తీసిందా? బిచ్చమెత్తుకుంటందా?” అన్నాడు ఓ దొడ్డు పెదిమల కార్మికుడు.

“నాకదంతా తెలువదు భయ్. మీ తీటుంటె దీసుకోండ్లి - లాపోతే మానేయ్యండ్లి - తుమ్ జానే కంపనీ జానే-” అన్నాడు పొట్టి క్లర్కు....

బాయి గడ్డమీద టోపి చేతబట్టుకొని వోర్‌మెన్ కేకలుపెడుతున్నాడు...

వెనుకొచ్చిన ముసలివాడికి తట్ట దొరకలేదు. సెమ్మాసు దొరకలేదు...

“నీయవ్వల కుకల్ దెం....ఏడికిబోయిన అల్లుకుబోతె పిల్లెదురైనట్టున్నది పని వరుస-” గొనిగాడు...

“ఎందుకత్తివిరా? ఏడనో మల్లో పవ్వగొట్టి పండక-” అమ్మోరు మచ్చల కమాన్ కిసకిసలాడిండు...

“ఔ బాంచెన్ కంపెనిచ్చే జీతానికి - శేట్లిచ్చే బియ్యానికి పవ్వలు గొట్టే టట్టున్నది బతుకు...” ముసలివాడు.

“ఏమాయెర్రా...టోకన్ పడేత్తె అయిపోయిందా?” వోర్‌మెన్.

“నాకు సెమ్మాసులేదు, తట్టలేదు” అన్నాడు ముసలివాడు.

“బి క్విక్....” మల్లీ అరుపు....

“చేతులతోనెత్తు - పంచెల ముల్లెగట్టి లాడీసులెయ్యి” అన్నాడెవడో...

“మాకు పని ఇసిరెలు గావాలె-” అని ఒక యువకుడు కేక బెట్టాడు.

వోర్‌మెన్ బూట్లు టకటక లాడించుకుంటూ వచ్చిండు...

“ఉన్నయేవో తీసుకుని నడువుండ్లి.”

“లేనోల్ల మాటో?” ముసలివాడు...

వోర్‌మెన్ తలగోక్కున్నాడు....

“మాకు పని ఇసెరెలు గావాలె-” మల్లీ ఓ అరుపు....

“సచ్చినోడు లేసి రావాలంటరు? లేవంటె ఏం జేత్తరు? ఇండెంటు జేద్దాం - జనరల్ స్టోరు నుంచి తెప్పిద్దాం.”

“ఆ పని అయిపోయింది. జనరల్ స్టోరులోనే లేవట ఇంకా రాలేదట-” క్లర్కు.

“ఇంతకూ ఏం జెయ్యమంటర్రా?” వోర్‌మెన్ బుర్ర వేడెక్కి పోతంది.

“ఎందుకులేవో బాయి అండర్ మేనేజరు నడుగుదాం...” అన్నాడెవడో.

“పా”...అంటే “పాండ్లి” అనుకున్నారు. వోర్‌మెన్ చిరుబురులాడుతూ పోన్ దగ్గరికి పరుగెత్తిండు.

కార్మికులు బాయికి నాలుగు ఫర్లాంగుల దూరంలో ఉన్న మేనేజరు దగ్గరికి పోయే సరికి మేనేజరు ఇంకా రాలేదు. చెట్ల కింద కూలబడి పోయారు...

అండర్ మేనేజరు కారులో వచ్చేసరికి తొమ్మిదయ్యింది. మేనేజరు వచ్చీ రావడంతోనే ఇంగ్లీషులో తిట్టడం సాగించాడు...

నలుగురైదుగురు ముందుకు జరిగి “సార్ నెలదినాలనుంచి చెప్పుతన్నం సెమ్మాసులు తట్టలు సరిపోతలేవని - ఉన్నవి లుకలుకలయినయని...”

“యూ బాస్టర్డ్స్ - లోపలికి దిగాల్సిందే....” అండర్ మేనేజరు అరిచి లోపలికి నడిచాడు....

కార్మికులు ఒకల మొఖాలొకరు చూసుకున్నారు. లోపలికి పోయిన మేనేజరు ఫోన్‌చేసి పర్సనల్ ఆఫీసర్‌ను పిలిచాడు. పర్సనల్ ఆఫీసర్ కాయిదాలు పట్టుకొని స్కూటర్ మీదొచ్చిండు. కార్మికులకేసి చూడకుండానే మేనేజరు గదిలోకి వెళ్లి మల్లీ వచ్చాడు...

# తల్లిచేప

పైన నీలినీలి ఆకాశం...క్రమంగా బూడిద వర్ణంలోకి మారుతోంది. అక్కడక్కడ అప్పుడప్పుడే మొలుచుకొస్తున్న చుక్కలు, తెల్లగా పాలిపోయి వెన్నెట్లో మిలుకు మిలుకు మంటున్నాయి....దుబ్బ కొట్టుకపోయిన పాదాలు అడ్డదిడ్డంగా నేలమీదపడుతున్నాయి. చెమటకు తడిసి ఎండిన చొక్కా పడపడమంటోంది... పొద్దంతా ఎండ, ఉక్కపోత - పర్వాలేదు ఇప్పుడు కొద్దిగా గాలి తోలుతోంది....

దారికి అటూయిటూ పట్నం తుమ్మచెట్లు - కుడిపక్క చెరువుకట్ట - అంటే మేం ఊరి దగ్గరకొచ్చినమన్నమాట. డేవిడ్ తన ఆలోచనలో తనున్నాడు. "వెన్నెల చల్లగా హాయిగా, ఉందికదూ!" అన్నాను. ఎక్కడన్నా నీళ్ళు దొరికితే మొఖంమీద చల్లుకొని, కాసిన్ని తాగితే మరింత హాయిగా ఉండేదన్నమాట గుర్తొచ్చింది. డేవిడ్ నా మొదటి మాట విన్నట్టులేదు. "ఇక్కడేదో చెరువున్నట్టున్నది. కాసిన్ని నీళ్ళు తాగిపోతే" అన్నాను మళ్ళీ నేనే...

"ఊరు దగ్గరే...ముందల మన పని గావాలి" డేవిడ్ జవాబు.

ఇద్దరం నడుస్తున్నాం. నాకు ఇంకేదన్నా మాట్లాడాలనే ఉన్నది. కాని, డేవిడ్ ఏం ఆలోచిస్తున్నాడో? పాపం డేవిడ్ వయసు ఇరువైమూడో అంతకన్న ఒకటి ఎక్కువో? ఈ వయసులోనే ఇన్ని ఆలోచనలు నాకులేవు...నా ఆలోచనలు వేరు. చెట్టునుచూసినా, పుట్టను చూసినా ఏదో పలవరింత గునగునాయించుకునే మాటలు.

ఇద్దరం ఊరిబందుకొచ్చాం. ఎడం పక్క చిన్నచిన్న గుడిసెలు. బహుశా అవి హరిజనుల గుడిసెలై ఉంటాయి - కుడిపక్క సర్కారు బావి - ఆలిశ్యంగా ఇల్లుచేరిన ఇల్లాలొకామె ఆదరబాదరగా నీళ్లు చేదుకుంటోంది. ఆమె పక్క పిల్లలు ఆకలికి కాబోలు ఏడుస్తున్నారు. కొంచెం దూరంలో జెండా కనిపించింది. ఆశ్చర్యం, తెల్లగా ఆ జెండామీద రాడికల్స్ అని రాసుంది. పోలీసులకు దానిమీద కన్ను బడలేదేమొ? నేనిట్లా ఆలోచిస్తుండగానే డేవిడ్ ఎడమపక్కకు తిరిగిండు. మేం సీదా పోతే అక్కడో చిన్న హోటల్ లాటి దున్నట్లున్నది. అక్కడ రేడియోలో తెలుగు వార్తలొస్తున్నయి అక్కడ మనుషులు ఏ విషయం తెలియకుండా మాట్లాడు తున్నారు.

మేం గుడిసెల చూర్ల కైనీడకింది నుండి మలుపులు తిరిగి ఊరు చివర కొచ్చాం. ఇంత సేపు ఎదురుపడ్డ మనుషులకు మొఖం పక్కకు బెట్టి డేవిడ్ నడవడం నేను గమనించాను.

మేం నడుస్తున్న వాడ గొల్లలవాడ అయ్యుంటుంది. మేకల అరుపులు, ఒకవిధమైన గదడ్‌గదడ్ వాసన రావడం కొండగుర్తు. అక్కడక్కడ మేకల పొదులున్నాయి. డేవిడ్ అడ్డదిడ్డంగా ఉన్న గుడిసెలను వాకిళ్లలో కాళ్లుబార జాపుకొని గడుక ముద్దలు మింగే మనుషులను తప్పించుకొని ఒక గుడిసె ముందాగిండు. ఆ గుడిసెకు తూర్పువైపు ఇంకో గుడిసెగోడ పడమటివేపు మరో గుడిసెగోడ ఉండి దానికదే ఎడంగా ఒంటరిగా ఉన్నది. గుడిసెముందు వాసాలు దేలిన చిన్నగుడిసె ఉంది. అందులో కుక్కిమంచమున్నది. ఆ గుడిసె ఛాతీ అంత ఎత్తే ఉన్నది....

మా అడుగుల చప్పుడుకు ఒక స్త్రీ గొంతు బెదురుతూ "ఎవలాల్లు" అన్నది?...

"నేనే నవ్వా! డేవిడ్‌ను" డేవిడ్.

ముసలమ్మ పోలీసులనుకున్నదేమొ? గొంతు గుర్తుపట్టి చిరాకికి చెయ్యడ్డం బెట్టుకొని గుడిసెలనుంచి బయటకొచ్చింది. ముసలమ్మ వెన్నెల సంగతి మరచి పోయినట్లున్నది. దీపం మలిగిపోయింది.

"నువ్వా బిడ్డా సానొద్దులకు" దీపం కిందబెట్టి డేవిడ్ ఒళ్ళంతా పునికింది. నాకేసి ప్రశ్నార్థకంగా చూసింది. నేను ఏమి మాట్లాడాలో తోచలేదు. గుడిసె వెనుకవేపున్న చింత మీద కొంగలు కాబోలు రెక్కలు టపటపలాడించి 'కావురు కావురు' మన్నాయి.

డేవిడ్ నాగురించి ఏ చెప్పిండో నాకు వినపడలేదు.

ఇద్దరం వంగి గుడిసెలోపలికి నడిచినం. గుడిసెచాలా చిన్నది. దండెంమీద, చిరిగిన పేగులు, గోడకు వేలాడేసిన చాట, మూలకు మట్టి వంటపాత్రలు...ఇంకో మూలకు కోళ్లగూడు...

"అవ్వా సెమటకు ఉప్పుదేలి సిటసిట బెడ్తుంది"....డేవిడ్.

"పోరడు ఏడబోయిండో, బాయికాడికిబొయి జెట్‌న నీళ్ళు సేదుకత్త. మీరట్ల మాట్లాడుకుంట కూకుండుండ్లి." కుండ చేతిలోనికి తీసుకున్నది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Talli+Chepa**

* * *